ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని అమెరికా బయల్దేరి వెళ్లారు.
2. 2025 ఆదాయపు పన్ను సవరణ బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెడతారు.
3. ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. అహ్మదాబాద్ లో నిన్న జరిగిన చివరి వన్డే మ్యాచ్ లో భారత జట్టు, ఇంగ్లాండ్ జట్టుపై 142 పరుగుల తేడాతో విజయం సాధించి, 3-0 తేడాతో సిరీస్ ను కైవసం చేసుకుంది.

---------------------

**PM CONCLUDES FRANCE VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని అమెరికా బయల్దేరి వెళ్లారు. రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, ప్రపంచ సహకారంపై కీలక చర్చలతో భారత్ - ఫ్రాన్స్ ల మధ్య బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ పర్యటన బలోపేతం చేసింది. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

యాక్షన్ సమ్మిట్‌కు సహ-అధ్యక్షత వహించారు. బాధ్యతయుతమైన కృత్రిమ మేధ అభివృద్ధిపై ఈ శిఖరాగ్ర సదస్సు దృష్టి సారించింది. ఈ సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఫ్రాన్స్ ను అభినందించిన ప్రధానమంత్రి తదుపరి ఎడిషన్ కు భారత్ ఆతిథ్యం ఇస్తుందని ప్రకటించారు. అంతకుముందు మార్సేలో, ఇరువురు నేతలు మజార్గ్యూస్ యుద్ధ స్మశానవాటికలో మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికులకు నివాళులర్పించారు. వారి త్యాగం శౌర్యం, కర్తవ్యానికి ప్రతీక అని నరేంద్ర మోదీ అభివర్ణించారు.

అలాగే ఇరువురు దేశాధినేతలు సంయుక్తంగా మార్సేలో భారత కాన్సులేట్ జనరల్‌ను ప్రారంభించారు. ఈ కొత్త కాన్సులేట్ దక్షిణ ఫ్రాన్స్ లోని నాలుగు ప్రాంతాలకు సేవలందిస్తూ, రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాడరాచేలోని అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ప్రయోగాత్మక రియాక్టర్ ని కూడా ఇరువురు నేతలు సందర్శించారు.

**NSD**

--------------------------

**PM SURYA GHAR**

ఇంటి పైకప్పుపై సౌర ఫలకాల ఏర్పాటుతో ఉచిత విద్యుత్తును అందించేందుకు తెచ్చిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఈరోజుతో ఏడాది పూర్తిచేసుకుంది. ఈ పథకం కింద ఈ ఏడాది జనవరి 27 నాటికి 8.40 లక్షలకు

పైగా కుటుంబాలకు ప్రయోజనం చేకూరింది. దేశవ్యాప్తంగా ఉన్న గృహాలకు స్వచ్ఛమైన, పునరుత్పాదక శక్తిని అందిస్తూ, మరింత సుస్థిరమైన భవిష్యత్తు దిశగా దేశాన్ని నడిపేందుకు 2024 ఫిబ్రవరి 13వ తేదీన కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. పునరుత్పాదక శక్తిని అందరికీ మరింత అందుబాటులో ఉంచేందుకు ఈ పథకం 40 శాతం రాయితీని అందిస్తోంది. ఇప్పటివరకు, 5.54 లక్షల గృహ వినియోగదారులకు దాదాపు 4 వేల 300 కోట్ల రూపాయలను కేంద్రం ఆర్థిక సహాయంగా విడుదల చేయగా, ప్రతి ఇంటికి సగటున 77 వేల రూపాయల కంటే ఎక్కువ రాయితీ అందుతోంది. అదనంగా, 45 శాతం మంది లబ్ధిదారులు వారి సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగాన్ని బట్టి సున్నా విద్యుత్ బిల్లులను పొందుతున్నారు. మార్చి 2027 నాటికి కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను సరఫరా చేయడం ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

--------------------------

**NT. LS-INCOME TAX BILL**

2025 ఆదాయపు పన్ను సవరణ బిల్లుని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం, సవరించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ బిల్లును సభా వ్యవహారాల జాబితాలో చేర్చారు. ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో కొత్త ఆదాయపు పన్ను బిల్లును తీసుకువస్తామని ప్రకటించారు. ఏటా 12 లక్షల రూపాయల వరకు సంపాదిస్తున్న వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కూడా మంత్రి ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల

మొదటి భాగంలో చివరి రోజైన ఈరోజున 2024 వక్ఫ్ (సవరణ) బిల్లుపై జాయింట్ కమిటీ నివేదికను కూడా  లోక్‌సభ, రాజ్యసభ లలో సమర్పించనున్నారు.

**NSD**

---------------------------

**BIRLA - CEO DELEGATION MEET**

భారత్ ప్రపంచానికి వ్యాపార, పెట్టుబడి అవకాశాలను మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యవహారాలలో నాయకత్వాన్ని, పరిష్కారాలను కూడా అందిస్తోందని లోక్ సభ స్పీకర్  ఓం బిర్లా ఉద్ఘాటించారు. 16 దేశాలకు చెందిన ప్రముఖ కంపెనీల యజమానులు, వ్యవస్థాపకులు, 100కు పైగా సీఈఓ ల ప్రతినిధి బృందంతో నిన్న పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ లో ప్రసంగిస్తూ ఓం బిర్లా... వసుధైవ కుటుంబకం లక్ష్యంగా రాజకీయ స్థిరత్వం, సుపరిపాలనతో భారత్ ప్రపంచ నాయకత్వంలో ప్రధాన స్థానాన్ని ఆక్రమించిందని అన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేయడంలో, దేశ ప్రాథమిక ప్రజాస్వామ్య విలువల ప్రాముఖ్యతను ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ వేదికపై భారత దేశ ఆర్థిక పురోగతిని, పెరుగుతున్న ప్రతిష్టను అర్థం చేసుకోవడంలో ప్రతినిధి బృందం ఆసక్తిని కనపరిచిందని ఓం బిర్లా పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**WORLD RADIO DAY**

ఈరోజు ప్రపంచ రేడియో దినోత్సవం జరుపుకుంటున్నారు. రేడియో ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, రేడియో ద్వారా సమాచారాన్ని పొందేలా

వారిని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఫిబ్రవరి 13వ తేదీన ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటారు. "రేడియో, వాతావరణ మార్పు" అనేది ఈ ఏడాది ఇతివృత్తం. ఈ సందర్భంగా శాశ్వతమైన, బహుముఖ, విస్తృతంగా అందుబాటులో ఉండే కమ్యూనికేషన్ ను ఉత్సవంగా జరుపుకునేందుకు ఇదొక అవకాశమని యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ప్రసార భారతి ఛైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ తన సందేశంలో వార్తలు, సమాచార వ్యాప్తి ద్వారా, దేశ సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రేడియో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. బహుజన హితాయ బహుజన సుఖాయ అనే నినాదంతో ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్‌వర్క్ గా పేరొందిన ఆకాశవాణి దేశ ప్రజలకు చేరువవుతోందని ప్రసార భారతి ఛైర్మన్ తెలిపారు.

ప్రసార భారతి సీఈఓ గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ.. ఆకాశవాణి దేశ సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలకు వాహకంగా ఉంటూనే మరోవైపు దేశంలోని శాస్త్రీయ పురోగతి ప్రయాణంలో ప్రజలను అనుసంధానం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా శ్రోతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దైనందిన జీవితంలో ఆకాశవాణి స్పృశించని అంశం ఏదీ లేదని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రగ్యా పాలివాల్ గౌర్ మాట్లాడుతూ.. దాదాపు తొమ్మిది దశాబ్దాల నుండి సమాచారం, విద్య, వినోదంతో ఆకాశవాణి శ్రోతలకు చేరువవుతోందని అన్నారు.

**NSD**

--------------------------

**VAISHNAW - RAILWAY MAHAKUMBH**

రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌తో కలిసి నిన్న న్యూఢిల్లీ రైల్ భవన్ లోని వార్ రూమ్ లో ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ నిర్వహణ పరిస్థితిని సమీక్షించారు. యాత్రికుల కోసం అన్ని మార్గాలలో రైళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ప్రయాగ్‌రాజ్ డివిజన్‌కు అవసరమైన అదనపు రైళ్లను నడపాలని ఆదేశించినట్లు కూడా మంత్రి పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**MAHAKUMBH - TRANSPORTATION**

ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రివేణి సంగమం చేరుకునేందుకు వీలుగా ఇ-రిక్షాలు, ఆటో రిక్షాలతో పాటు షటిల్ బస్సులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో పోలీసు కమిషనర్ నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కొత్త ట్రాఫిక్ ఏర్పాట్లతో భక్తులు ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం లేకుండానే త్రివేణి సంగమం చేరుకోవచ్చు. ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర మదంద్ మాట్లాడుతూ, పార్కింగ్ స్థలాల నుండి సంగమం వరకు నడిచి వెళ్లే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు

**NSD**

--------------------------

**NEW CRICKET**

పురుషుల క్రికెట్ లో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో భాగంగా నిన్న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన చివరి మ్యాచ్ లో భారత్, ఇంగ్లాండ్ పై 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. 3-0 ఆధిక్యంతో క్లీన్ స్వీప్ చేసి సిరీస్ ను కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 356 పరుగులు చేసింది. శుభ్ మన్ గిల్ 112 పరుగులతో సెంచరీ చేయగా, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ లు చెరో అర్ధ సెంచరీ, కేఎల్ రాహుల్ 40 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

**NSD**

--------------------------

**MIS-TOP CROPS**

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర ప్రధాన ఉత్పాదక రాష్ట్రాలలో టమాటా ధరలు పడిపోతున్న దృష్ట్యా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (MIS) లోని రవాణా భాగాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకం కింద, టమాటా, ఉల్లి, బంగాళాదుంప పంటలను ఉత్పత్తి చేసే రాష్ట్రం నుండి ఇతర వినియోగ రాష్ట్రాలకు రవాణా చేయడానికి, నిల్వ చేయడానికి అయ్యే నిర్వహణ ఖర్చును జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య, భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య వంటి కేంద్ర నోడల్ ఏజెన్సీలకు తిరిగి చెల్లిస్తామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

--------------------------

**HARYANA-JAL SHAKTI MINISTER**

హర్యానాలోని డార్క్ జోన్ బ్లాక్‌లలో భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచేందుకు జలశక్తి మంత్రిత్వ శాఖ సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తెలిపారు.

**NSD**

--------------------------

**SANT :: RZ EP-II 12.02.2025**

**PM CONCLUDES FRANCE VISIT**

Prime Minister Narendra Modi has concluded a successful visit to France and departed for the United States. The visit reinforced the strong strategic partnership between India and France, with key discussions on defence, technology, trade, and global cooperation.

During the visit, Prime Minister Modi and French President Emmanuel Macron co-chaired the Artificial Intelligence Action Summit, a major international event focused on responsible AI development. While congratulating France on hosting the summit, Prime Minister Modi announced that India would host the next edition.

Earlier in the day in Marseille, both leaders paid tribute to Indian soldiers who fought in World War I and II at the Mazargues War Cemetery. Laying wreaths in their honor, Prime Minister Modi described their sacrifice as a symbol of valor and duty that will always be remembered.

In a significant diplomatic step, Prime Minister Modi and President Macron jointly inaugurated the Consulate General of India in Marseille. This new consulate will serve four regions in southern France, further strengthening economic, cultural, and people-to-people ties. Large numbers of Indian diaspora members gathered to witness the historic occasion, and Prime Minister Modi deeply appreciated President Macron's

presence at the event.

The two leaders also visited the International Thermonuclear Experimental Reactor (ITER) in Cadarache, becoming the first Heads of State or Government to visit the world's largest fusion energy project. They reviewed the progress of ITER, where scientists are working to generate 500 MW of fusion power. India has been a key contributor to this global initiative, with around 200 Indian scientists and major industry players actively involved.

Further deepening maritime ties, Prime Minister Modi and President Macron visited the Marseilles Port. The visit underscored India's expanding maritime and trade networks, with both leaders emphasizing greater cooperation in logistics, sustainability, and global trade.

**RAJADURAI P/ PARIS/ MAIL/1858 HRS.**

**NT. LS-INCOME TAX BILL**

The Income-Tax Bill, 2025 is scheduled to be introduced in the Lok Sabha tomorrow. The Bill, which is aimed at consolidating and amending the law relating to income-tax, has been listed in the business of the House. In her Budget speech, Finance Minister Nirmala Sitharaman had announced to bring to a new Income Tax Bill. She had also announced that individuals earning up to 12 lakh rupees annually will pay no income tax.

**The Report of the Joint Committee on the Waqf (Amendment) Bill, 2024 is also scheduled to be tabled in the Lok Sabha and Rajya Sabha tomorrow, which is the last day of first part of Budget Session of Parliament.<><>**

**ANUPAM/DIWAKER/2352**

**PARAS MP-I**

**13.02.2025**

**WORLD RADIO DAY (MUST FOR AAJ SAVERE & MORNING BULLETINS )**

Today is World Radio Day. Every year on 13th February, World Radio Day is observed to raise awareness among the people about the importance of radio and to encourage access to information through radio. It is also a day to remember the unique power of radio which touches lives and brings people together from every corner of the globe. This year the

theme of the World Radio Day is - Radio and Climate Change.

In her message on World Radio Day, Director General of UNESCO Audrey Azoulay said, World Radio Day is an opportunity to celebrate this enduring, versatile and widely accessible means of communication. She said, this year, we are paying tribute to the different ways in which radio serves as a tool for adapting to and mitigating the effects of climate disruption in the rapidly changing world.

In his message on World Radio Day, Chairman of Prasar Bharati Navneet Kumar Sehgal said, through dissemination of news and information, radio has an important role in cultural and economic development of the nation. He said, with the motto of Bahujan Hitaya Bahujan Sukhaya, Akashvani which is the biggest radio network in the world, is reaching the people of the country.

**(BYTE : CHAIRMAN PRASAR BHARATI)**

Greeting listeners, Chief Executive Officer of Prasar Bharati Gaurav Dwivedi said, on one hand, Akashvani has been a carrier of India's rich culture and traditions and on the other, it has connected people at large with the journey of scientific progress in India. He said, there is hardly an aspect of daily life that has been left untouched by Akashvani.

**(BYTE : PRASAR BHARATI CEO)**

Conveying her greeting on World Radio Day, Director General of Akashvani Dr Pragya Paliwal Gaur said, since nearly nine decades Akashvani is reaching the listeners with information, education and entertainment.

**(BYTE : DG AKASHVANI)**

**<><>ANUPAM/0307**

**SANT EP-II 12.02.2025**

**CRICKET**

In Men's Cricket, India beat England by 142 runs in the third of the three match T20I series to clean-sweep the hosts 3-0. Earlier, put in to bat, Men in Blue made 356 runs in stipulated 50 overs. The daunting total was powered by Shubman Gill’s incredible century of 112 runs along with fifties by Virat Kohli and Shreyas Iyer. KL Rahul’s 40 off 29 balls also played a key role.

England had won the toss and opted to field.
<><><> **<><><>NET/GK/2043 HRS**

**SANT EP-I**
**12.02.2025**

**BIRLA-CEO DELEGATION MEET**

Lok Sabha Speaker Om Birla has asserted that India not only provides business and investment opportunities to the world but it also provides leadership and solutions in global affairs. Addressing a delegation of more than 100 CEOs, Owners and Founders of renowned companies from 16 countries in Parliament House complex today, Mr Birla said that India has taken the centre stage in global leadership due to political stability and good governance with a vision of Vasudhaiv Kutumbkam. He emphasized the significance of India’s foundational democratic principles in shaping the nation's trajectory and fostering an environment conducive to prosperity.

The delegation demonstrated a keen interest in understanding India’s economic progress and its rising stature on the global stage. During the interaction, the members of the delegation sought to learn more about the policies that have propelled India’s growth and its evolving role in the international community.

**<><>PALLAVI/1940 HRS**

**SANT EP-I**
**12.02.2025**

**MIS-TOP CROPS**

The government has approved the implementation of the transportation component of the Market Intervention Scheme (MIS) in view of the falling prices of tomatoes in Madhya Pradesh, Maharashtra, and other major producing states. Ministry of Agriculture in a statement has said that, under the scheme, the operational cost incurred in the storage and transportation of tomato, onion, and potato crops from the producing state to other consuming states will be reimbursed to Central Nodal Agencies like the National Cooperative Consumers Federation and the

National Agricultural Cooperative Marketing Federation of India.

**<><><>PRIYA/2007HRS**

**SANT :: LAXMI EP-I 12.02.2025**

**HARYANA-JAL SHAKTI MINISTER**

Union Jal Shakti Minister C.R. Patil has said that the Jal Shakti Ministry will take effective steps to improve the groundwater level in the dark zone blocks of Haryana. He informed that various blocks of about 150 districts across the country have come in the dark zone, including Haryana.

Mr. Patil was addressing a press conference organized at Haryana Niwas in Chandigarh today along with Haryana Agriculture Minister Shyam Singh Rana. He said that the effort of the Jal Shakti Ministry will work towards promoting groundwater recharge and water harvesting, so that permanent improvement can be brought in the groundwater level. Mr. Patil said -

**<><><>Ashwani Kumar Sharma/Chandigarh/Mail/1828 hrs.**

**PARAS NP-I 12.02.2025**

**PM-SURYA GHAR WITH V/C (FOR MORNING 13.02.2025)**

Pradhan Mantri Surya Ghar Muft Bijli Yojana is today celebrating one year of empowering households with free electricity by facilitating the installation of rooftop solar panels. Over 8.40 lakh households have been benefited through rooftop solar installations as of 27th January this year.

More from correspondent:-

**V/C PRIYA**

***Launched on 13th February 2024, this initiative is driving India's transition to a more sustainable future, providing clean, renewable energy to households across the country. The scheme offers a subsidy of up to 40 per cent, making renewable energy more affordable and accessible. So far, nearly 4 thousand 300 crore rupees has been disbursed as Central Financial Assistance to 5.54 lakh residential consumers, with each household receiving an average subsidy of over 77 thousand rupees. Additionally, an estimated 45 per cent of the beneficiaries are now receiving zero***

***electricity bills, depending on their solar powe r generation and consumption pattern. This initiative is reshaping India's energy landscape with a bold vision to supply solar power to one crore households by March 2027.With Pallavi Parmar's report, Priya Mondal, Akashvani News, Delhi.***

**<><><>PRIYA/2212**

**PARAS:AK MP-I 13.02.2025**

**MAHAKUMBH - TRANSPORTATION**

To ensure smooth travel of devotees in the Prayagraj Mahakumbh, shuttle buses will now be available along with e-rickshaws and auto rickshaws to reach Sangam without hassle. This decision was taken earlier in a meeting held by the Police Commissioner with police officers and other senior officials. A report:

<><>**ADARSH/ABHISHEK/MAIL/0309 HRS**

**PARAS NP-I**

**12.02.2025**

**VAISHNAW-RAILWAY MAHAKUMBH**

Railway Minister Ashwani Vaishnaw along with CEO and Chairman Railway Board Satish Kumar today reviewed crowd management situation of Prayagraj Railway stations in the war room at Rail Bhavan in New Delhi. The Minister instructed officials to ensure that trains are made available for pilgrims in all directions. He also mentioned that the Prayagraj division has been directed to run extra trains as needed to ease passenger congestion while ensuring passenger comfort in the holding areas.

**ANUPAM/2202**